JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రభాత జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి | మంగళవారం 10-02-2026

Medchal - Malkajgiri | Tuesday 10-02-2026

Follow: jayabherinews

సంపుటి : 02 | సంచిక : 255

పేజీలు : 8 | వెల : 5

Vol. 02 | Issue 255 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889 call me

jayabheripaper@gmail.com

కాంగ్రెస్ పార్టీని ఓడించండి

- నీ టైమ్ అంతా రెండేళ్లే ఆ తర్వాత గులాబీ జెండా ఎగురుతుంది
- ఆ తర్వాత నువ్వు పాతాళంలో దాక్కున్నా వదిలి పెట్టం పొట్టోడా..

✍ జయభేరి, వరంగల్, ఫిబ్రవరి 8 :

అన్న ఎన్టీఆర్‌ను, ఆ తర్వాత చంద్రబాబు, వైఎస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్‌లను చూశామని, కానీ రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని మనం చూడలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. హామీల గురించి అడిగితే 'లాగులో తొండలు విడిచిపెడుతా', 'గుడ్లు పీకి గోటీలు ఆడుతా', 'పేగులు తీసుకుని మెడలో వేసుకుంటా' అని అంటున్నారని, కానీ ఇంతమంది ముఖ్యమంత్రులను మనం చూసినా వారెవరూ ఇలా మాట్లాడలేదని అన్నారు. భూపాలపల్లి, పరకాలలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని ముఖ్యమంత్రి చెబుతున్నారని, అసలు ఆయన రద్దు చేయడానికి, జిల్లాను ఆయన చేశాడా అని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే భూపాలపల్లి ప్రజలు వీపు చింతపండు చేస్తారని కేటీఆర్ అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిడితే ఊరుకునేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. "నీ టైమ్ అంతా రెండేళ్లే. ఆ తర్వాత గులాబీ జెండా ఎగురుతుంది. ఆ తర్వాత నువ్వు పాతాళంలో దాక్కున్నా వదిలి పెట్టం, పొట్టోడా. కేసీఆర్‌తో పాటు మా కార్యకర్తలను అంటే ఊరుకునేది లేదు" అని అన్నారు. తిడితే తనను, ఇతర నాయకులను తిట్టుకోవచ్చని, కానీ కేసీఆర్‌ను, బీఆర్ఎస్ కార్యకర్తలను తిడితే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఎంతమంది దేవుళ్లు ఉంటే అంతమంది దేవుళ్లను మొక్కుకున్నా

...మిగతాది 2 లో

వాళ్లు తెలంగాణకు చేసిందేమి లేదు..

బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు.. సీఎం రేవంత్ రెడ్డి

...మిగతాది 2 లో

"రాష్ట్రంలో ఫిబ్రవరి 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను ఉద్దేశించి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సారి ఎన్నికల్లో త్రిముఖ పోరు జరుగుతోందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉండబోతుందన్నారు. రాష్ట్రానికి ఎవరు ఏం చేశారో అనేది చూసి తెలంగాణ ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని ఆయన అన్నారు.

✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం అధికారికంగా ముగిసిన నేపథ్యంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి మున్సిపాలిటీల అభివృద్ధిని పట్టించుకోలేదని బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీఎం చేసిన కొన్ని వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. మున్సిపాలిటీల్లో ఉన్న అనేక సమస్యలకు బీఆర్ఎస్ పాలనే కారణమని సీఎం పేర్కొన్నారు. కీలక పదవులు కేసీఆర్ కుటుంబం చేతిలోనే ఉండగా, పదేళ్ల పాటు మున్సిపల్ పాలన కూడా బీఆర్ఎస్ ఆధీనంలోనే సాగిందన్నారు. ఇన్నేళ్లలో పేదలకు రేషన్ కార్డులు, ప్రాథమిక సాయం కూడా సరిగా అందలేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు నేపథ్యంలో వందల ఎకరాల భూముల కబ్జా ఆరోపణలను ప్రస్తావించిన రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్-బీజేపీ రెండూ ఒకటేనని, కేంద్ర బడ్జెట్ విషయంలో పరస్పరం మద్దతు ఇచ్చుకుంటున్నాయని ఆరోపించారు. బీజేపీ నాయకులు రాముడికంటే ఎక్కువగా ఓవైసీ పేరు ప్రస్తావిస్తారని, ఓవైసీని అల్లావుద్దీన్ అద్భుత దీపంలా ఉపయోగించుకుని ఓట్లు సాధిస్తున్నారని విమర్శించారు. బీజేపీకి అవసరమైనప్పుడు ఓవైసీ గుర్తుకొస్తారని, ఇది ప్రజలు గమనించాలన్నారు. కేంద్ర ప్రభుత్వంపై కూడా

...మిగతాది 2 లో

సూపర్ సిక్స్ సూపర్ హిట్

- పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లను
- మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను, 5,757 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ
- పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి
- అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం : సీఎం చంద్రబాబు

✍ జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 8 :

సంక్షేమ పథకాల అమలు నుంచి భారీ పెట్టుబడుల ఆకర్షణ వరకు తమ ప్రభుత్వ పాలన దార్శనికతను, భవిష్యత్ లక్ష్యాలను ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూనే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను, అధికార దుర్వినియోగాన్ని ఎండగట్టారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామని, గత ప్రభుత్వం వీటిని రద్దు చేసి పేదవాడి కడుపు కొట్టిందని విమర్శించారు. గత పాలనలో జరిగిన భూ అక్రమాలపై ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. "తాడేపల్లి ప్యాలెస్ వద్ద హెలిపాడ్ కోసం ఒక ప్రైవేటు భూమిని అక్రమంగా 22ఏ నిబంధన కింద చేర్చారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఈ స్థాయిలో అధికారాన్ని దుర్వినియోగం చేయడం దారుణం. ఇది కేవలం తాడేపల్లికే పరిమితం కాలేదు, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటివి జరిగాయి" అని వ్యాఖ్యానించారు. దీనికి పరిష్కారంగానే భూవివాదాలు లేని పకడ్బందీ సర్వే ప్రక్రియను చేపట్టామని, క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు

...మిగతాది 2 లో

2 లో

మధిర అంటే నాకు ప్రాణం

- హైదరాబాద్, అమెరికా తరహాలో మధిరలో అత్యున్నత వైద్య రక్షణ సదుపాయాలు కల్పిస్తాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి

✍ జయభేరి, మధిర :

నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి, ఈ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించిన మీ రుణం తీర్చుకోవడమే నా ఏకైక లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. భట్టి మాట్లాడుతూ.. మధిర కీర్తి ప్రతిష్టలను పెంచుతూ, మరో 50 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అద్భుతమైన పట్టణాన్ని నిర్మించే బాధ్యతను నేను తీసుకుంటున్నానని అన్నారు. హైదరాబాద్, అమెరికా తరహాలో మధిరలో అత్యున్నత వైద్య రక్షణ సదుపాయాలు కల్పిస్తాం. రెప్పపాటు కూడా కరెంటు పోకుండా అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థను, స్వచ్ఛమైన నగరం కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వేగవంతం చేస్తున్నాం. పట్టణ విస్తరణకు కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు పనుల కోసం ఇప్పటికే నిధులు జమ చేశామని అన్నారు. వర్షపు నీరు, మురుగు నీటి తరలింపునకు ప్రత్యేక మార్గాలు నిర్మిస్తూనే, వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్, బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్నాం. మన బిడ్డలు పోటీ పరీక్షలకు మధిరలోనే సిద్ధమయ్యేలా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం.

ఇక ఇవాళ్టి నుంచి గ్రేటర్ 3 కార్పొరేషన్లు

✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 9 :

300 డివిజన్లతో దేశంలోనే అతి పెద్ద మహానగరంగా విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 10వ తేదీన మూడు కార్పొరేషన్లుగా విభజించనుంది. ఈ నేపథ్యంలోనే ఆయా కార్పొరేషన్లు ఏ విధంగా ఏర్పాటు కానున్నాయి? వాటి పేర్లు ఏంటి?



2 లో

మున్సిపల్స్‌కు అంతా సిద్ధం

- ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో సెలవు

✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 9 :

రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా, పోలింగ్ జరిగే రోజైన ఫిబ్రవరి 11న ఓటర్లు తమ ఓటు హక్కును ఎటువంటి ఆటంకం లేకుండా వినియోగించుకోవడానికి వీలుగా ఆయా ప్రాంతాల్లో స్థానిక సెలవు

...మిగతాది 2 లో

ఇక గల్ఫ్ దేశాలే

ప్రపంచ వాణిజ్య యుద్ధాలు, ట్రంప్ టారిఫ్ వార్‌తో ప్రపంచ వ్యాప్తంగా సప్లయ్ చైన్ దెబ్బతింటోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కారణంగా చాలా దేశాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. భారత్‌పై ట్రంప్ 2.0 విధించిన టారిఫ్‌లతో ఫార్మా, టెక్స్‌టైల్, జెమ్స్ తదితర రంగాలు ఒడిదుడుకులకు లోనయ్యాయి.

2 లో

మొదటిపేజీ తరువాయి

వాళ్లు తెలంగాణకు చేసిందేమి లేదు..

రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని ప్రధాని మోదీ ఇచ్చిన హామీని బీజేపీ విస్మరించిందని ఆరోపించారు. అలాగే మహారాష్ట్రతో సంబంధం ఉన్న మేడిగడ్డ అంశంలో తెలంగాణ రైతులకు తగిన న్యాయం జరగలేదని, ముంపు భూముల నష్టపరిహారం విషయంలో రాష్ట్రాన్ని మోసం చేశారని వ్యాఖ్యానించారు. బండి సంజయ్ ఇచ్చిన హామీలు అమలుకాకపోవడాన్ని ప్రస్తావిస్తూ, ఇప్పుడు కొత్తగా ఇచ్చే హామీలను ప్రజలు ఎలా నమ్మాలని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు లక్షల కోట్ల నిధులు ఇచ్చామని చెబుతున్నా, అవి పన్నుల వాటాలో భాగమేనని, అందులోనూ దక్షిణ రాష్ట్రాలకు తీవ్ర వివక్ష జరుగుతోందని విమర్శించారు. ఈ విషయాలపై కేంద్ర మంత్రులు ప్రధాని మోదీని ఎందుకు ప్రశ్నించడంలేదని నిలదీశారు. ఈ ఎన్నికల్లో ప్రజలు వాస్తవాలను గమనించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీని ఓడించండి

అధికారంలోకి వచ్చాక వదిలి పెట్టేది లేదని అన్నారు. ఆయన పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదని, లాగుల తొండల్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో పాలన పక్కకు పెట్టి కుంభకోణాలకు తెరలేపారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు.సింగరేణిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బావమరిది కలిసి దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ప్రజలను ఆ పార్టీ నాయకులు ముంచుతారని హెచ్చరించారు. రూ.4 వేల పెన్షన్, తులం బంగారం, రైతుబంధు పెంపు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే హామీలు అమలవుతాయని ఓటర్లకు సూచించారు.

మధిర అంటే నాకు ప్రాణం

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రత్యేక శిక్షణ, లోన్లు మరియు ఇండస్ట్రియల్ పార్కులో స్థలాలు కేటాయిస్తాం. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం. డంపింగ్ యార్డ్ తొలగించి వైరా నది పరివాహక ప్రాంతాన్ని పార్కులు, వాకింగ్ ట్రాక్లతో సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ అభివృద్ధి పనుల్లో వీసమెత్తు అవినీతి జరగకుండా నేనే స్వయంగా నాణ్యతను పర్యవేక్షిస్తాను. అభివృద్ధి అంటే మధిర అన్నట్టుగా రాష్ట్రానికే రోల్ మోడల్గా నిలుపుతానని అన్నారు.

సూపర్ సిక్స్ సూపర్ హిట్

పాస్ పుస్తకాలను అందిస్తున్నామని తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తి.. 20 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంరాష్ట్ర అభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరిస్తూ, పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. రూ.440 కోట్లతో నిర్మించిన దయాఫ్రమ్ వాల్ను గత పాలకులు ధ్వంసం చేయడం వల్ల, ఇప్పుడు దాని పునర్నిర్మాణానికి అదనంగా రూ.1000 కోట్లు ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు శ్మశానం, ఎడారి అని విమర్శించిన అమరావతిని వచ్చే మూడేళ్లలో దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా (మోస్ట్ లివబుల్ సిటీ) తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.ఉద్యోగాల కల్పన, పారిశ్రామిక ప్రగతిపై మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను, 5,757 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టులతో ఏపీ రూపురేఖలు మారనున్నాయని అన్నారు. అధికారులంతా టీమ్ స్పిరిట్తో పనిచేసి, ప్రభుత్వ పాలన ప్రజలకు వేగంగా అందేలా చూడాలని (స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్) పిలుపునిచ్చారు.రైతుల కోసం మార్కెట్ జోక్యం, ధాన్యం కొనుగోళ్లకు తక్షణ చెల్లింపులు, రోడ్ల నిర్మాణం, ఇంటింటికీ కుళాయి, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ వంటి పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. 202627 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ ఉండాలని అధికారులను ఆదేశించారు.

మున్సిపల్స్ కు అంతా సిద్ధం

ప్రకటించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది.పోలింగ్ జరిగే మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, సహకార సంఘాలు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు సెలవు వర్తిస్తుంది.విద్యాసంస్థల మూసివేత: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలకు ఆ రోజున సెలవు ప్రకటించాలని ఎస్ఈసీ స్పష్టం చేసింది. చాలా విద్యాసంస్థలను పోలింగ్ కేంద్రాలుగా వినియోగిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రైవేట్ కంపెనీలకు సూచన: సాఫ్ట్వేర్ సంస్థలు, షాపింగ్ మాల్స్, ఇతర ప్రైవేట్ పరిశ్రమలలో పనిచేసే సిబ్బందికి కూడా ఓటు వేయడానికి వెసులుబాటు కల్పించాలని, అవసరమైతే వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఎన్నికల సంఘం సూచించింది.కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యతలు: ప్రతి జిల్లాలో సెలవు ప్రకటన అమలును జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఓటర్లు తమ ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చేలా అవగాహన కల్పించాలని ఎస్ఈసీ ఆదేశించింది.నిబంధనల ఉల్లంఘన: సెలవు ప్రకటించకుండా సిబ్బందిని విధులకు హాజరుకావాలని ఒత్తిడి చేసే సంస్థలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.పోలింగ్ శాతం పెంచడం, ప్రజాస్వామ్యప్రక్రియలో ప్రతి పౌరుడిని భాగస్వామిని చేయడమే లక్ష్యంగా ఈ సెలవును ప్రకటించారు.

రేవంత్ రాజ్యం..

మున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయం రేవంత్ రెడ్డి సెట్ చేసిన అజెండా చుట్టూనే తిరుగుతోంది. పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, దానినే అస్త్రంగా చేసుకుని అధికార పక్షానికి బుద్ధి చెబుతామని బీఆర్ఎస్ మొదట్లో ప్రకటనలు చేసింది. కానీ, క్షేత్రస్థాయిలోకి వెళ్లేసరికి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎన్నికల వాతావరణాన్ని తన నియంత్రణలోకి తీసుకున్నారు. ఆయన ఎంచుకున్న అజెండాలో ఎక్కడా పట్టణ సమస్యలు గానీ, అభివృద్ధి గానీ ప్రధానంగా లేవు. పూర్తిగా రాజకీయ విమర్శలే అస్త్రాలుగా మారి ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నారు.రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను కేవలం మున్సిపాలిటీల గెలుపు కోణంలో చూడకుండా, తన రాజకీయ ప్రత్యర్థులైన కేసీఆర్, మోదీల విశ్వసనీయతను దెబ్బతీసే రిఫరెండంగా మార్చేశారు. కేసీఆర్ జాతిపిత కాదు, ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు నిందితులు ఎవరు , బీజేపీబీఆర్ఎస్ మధ్య ఉన్నది పెవికాల్ బంధం అంటూ ఆయన సంధిస్తున్న ప్రశ్నలు ప్రజల్లో చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా కేసీఆర్ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదంటూ బీజేపీని నిలదీయడం ద్వారా.. ఆ రెండు పార్టీల మధ్య రహస్య అవగాహన ఉందనే అభిప్రాయాన్ని బలంగా కల్పించడంలో రేవంత్ సఫలమయ్యారు.ముఖ్యమంత్రి ఇంత వేగంగా రాజకీయ ట్రాక్ మారుస్తారని బీఆర్ఎస్, బీజేపీ ఊహించలేకపోయాయి.కేటీఆర్ తన పార్టీ శ్రేణులకు స్థానిక సమస్యలపై పోరాడాలని లేఖలు రాస్తున్నప్పటికీ, రేవంత్ విసిరిన ట్రాప్లో చిక్కుకుని ప్రతిపక్షాలు కూడా అవే అంశాలపై కౌంటర్లు ఇవ్వడానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఫలితంగా, పట్టణాల్లో ఉండాల్సిన రోడ్లు, డ్రైనేజీలు, హైడ్రా వంటి అంశాల కంటే కేసీఆర్ అరెస్ట్, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలే ఎన్నికల ప్రధాన అజెండాగా మారిపోయాయి. రేవంత్ సెట్ చేసిన ఈ ఎజెండాలో ప్రతిపక్షాలు ఆయనను అందుకోలేక ఆయాసపడుతున్నాయి.ఒకవేళ ఇదే పద్ధతిలో ఎన్నికల ప్రచారం ముగిసి, పోలింగ్ జరిగితే రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యం ముందు రెండు ప్రధాన ప్రతిపక్షాలు తేలిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. స్థానిక సమస్యల కంటే రాష్ట్ర స్థాయి రాజకీయాల ప్రభావమే ఓటరుపై ఎక్కువగా పడుతోంది. ప్రభుత్వ వ్యతిరేకతను ఓట్ల రూపంలోకి మలచుకోవడంలో విపక్షాలు విఫలమవుతుండగా, రేవంత్ మాత్రం ప్రత్యర్థుల మధ్య ఉన్నపొత్తులను, అవినీతి ఆరోపణలను ఎండగట్టడం ద్వారా తన ఇమేజ్ను మరింత పెంచుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి మెజారిటీని ఇచ్చే అవకాశం ఉంది. అభివృద్ధి మంత్రం కంటే ప్రత్యర్థుల బలహీనతలను ఎత్తిచూపడం ద్వారా ఎన్నికల్లో గెలవచ్చనే తన పాత ఫార్ములాను రేవంత్ ఇక్కడ కూడా సమర్థవంతంగా అమలు చేస్తున్నారు.

ఇక గల్ఫ్ దేశాలే

ప్రపంచ వాణిజ్య యుద్ధాలు, ట్రంప్ టారిఫ్ వార్తో ప్రపంచ వ్యాప్తంగా సప్లయ్ చైన్ దెబ్బతింటోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కారణంగా చాలా దేశాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. భారత్పై ట్రంప్ 2.0 విధించిన టారిఫ్లతో ఫార్మా, టెక్స్టైల్, జెమ్స్ తదితర రంగాలు ఒడిదుడుకులకు లోనయ్యాయి. చాలా మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ తరుణంలో మోదీ తన చాణక్యంతో వ్యాపార విస్తరణపై దృష్టి పెట్టారు.

అమెరికాను మించిన ఒప్పందాలు చేసుకుంటూ టారిఫ్ల ప్రభావం భారత్పై పడకుండా చేశారు. ఆస్ట్రేలియా, యూకే, యూఏఈ, యురోపియన్ యూనియన్తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నారు. దీంతో షాక్ అయిన ట్రంప్ ఇప్పుడు దిగి వచ్చారు. భారత్తో వాణిజ్య ఒప్పందానికి సై అంటున్నారు. అదీ మనం చెప్పినట్లుగా, మన కండీషన్స్ అంగీకరిస్తూనే.ప్రపంచ వాణిజ్య యుద్ధాల మధ్య భారత్, యూరోపియన్ యూనియన్, అమెరికాతో ఒప్పందాల తర్వాత గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)లోని ఆరు దేశాలతో ఫ్రీ ట్రేడ్ ఒప్పంద చర్చలు ప్రారంభించింది. యూఏఈ, ఒమాన్తో ఇప్పటికే అమలులో ఉన్న ఒప్పందాలు ఆధారంగా, సౌదీ అరేబియా, ఖతర్, కువైత్, బహ్రెయిన్తో సంబంధాలు బలోపేతమవుతాయి. ఈ చొరవ భారత విదేశీ వ్యాపార వ్యూహానికి కొత్త ఊపిరి పోస్తుందిఒప్పందం విజయవంతమైతే, ఆహార ఉత్పత్తులు, ఫార్మా, టెక్నాలజీ ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. గల్ఫ్ దేశాల నుంచి ఇన్వెస్ట్మెంట్లు మాన్యుఫాక్చరింగ్, ఇన్ఫ్రా ప్రాజెక్టుల్లో ప్రవేశిస్తాయి. ఇది ఉద్యోగాలు, జీడీపీ వృద్ధికి దోహదపడుతుంది. ఇప్పటికే యూఏఈతో విస్తరణ జరిగిన మోడల్, మిగతా దేశాలకు మార్గదర్శకంగా పనిచేస్తుంది. రు నెలలుగా ట్రంప్ భారత్ను ఇబ్బంది పెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మోదీపై, భారత్పై విమర్శలు చేస్తున్నారు. అయితే మన సహనం మోదీకి చికాకు తెప్పించింది. చివరకు మోదీ వద్దకు ట్రంపే దిగివచ్చేలా చేసింది. ట్రంప్ టారిఫ్ వార్ నుంచి వెనక్కి తగ్గారు. 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. ఇక నెలులగా జరుగుతున్న వాణిజ్య ఒప్పందం చర్చలు కొలిక్కి వచ్చాయి. మొదటి దశ వాణిజ్య ఒప్పందం ఆమోదం పొందింది. ఈమేరకు రెండు దేశాలూ ఐక్యంగా ప్రకటన విడుదల చేశాయి. పరస్పర ప్రయోజనాలు కలిగించే పూర్తి ఒప్పందానికి పునాది వేశాయి.తాజాగా కుదిరిన మధ్యంతర ఒప్పందంపై కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. ఈ ఒప్పందాన్ని భారత వాణిజ్య చరిత్రలో మైలురాయిగా ప్రకటించారు. ఇది దేశ ఎగుమతులకు 30 ట్రిలియన్ డాలర్ల అవకాశాలు తెరుస్తుందని చెప్పారు. ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), రైతులు, చేపలు పట్టేవారికి గణనీయ ప్రయోజనాలు చేకూరుతాయి. ఎగుమతుల పెరుగుదలతో దేశవ్యాప్తంగా మహిళలు, యువతకు అనేక ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది.భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో దుస్తులు, చర్మ సామగ్రి, జుట్టు ఉత్పత్తులు, ప్లాస్టిక్, రబ్బర్ వస్తువులు, కొన్ని రసాయనాలు, ఇంటి అలంకార వస్తువులు, చేతి పని నైపుణ్య ఉత్పత్తులు, ఎంపికైన యంత్రసామగ్రి ధరలు తగ్గుతాయి. అమెరికన్ పరిశ్రమ వస్తువులు, కొన్ని పండ్లు, సోయాబీన్ ఆయిల్, వైన్ వంటి వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ టారిఫ్లను తొలగించనుంది లేదా తగ్గిస్తుంది. మరోవైపు, భారత జనరిక్ మందులు, రత్నాలు, వజ్రాలు, విమాన భాగాలపై అమెరికా సుంకాలు ఎత్తేసే అవకాశం ఉంది. భారత్, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపుతుందని అమెరికా పేర్కొంది. బదులుగా అమెరికా నుంచి పెద్ద మొత్తంలో ఇంధనం, గ్యాస్ దిగుమతి చేస్తామని భారత్ అంగీకరించింది. 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికన్ దిగుమతులకు మార్గం సుగమం అవుతుంది. ఇక భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పాకిస్తాన్కు తీవ్ర నష్టం కలిగిస్తోంది. అమెరికా టారిఫ్ల నుంచి తప్పించుకుని భారత టెక్స్టైల్స్, జెమ్స్ పరిశ్రమలు యూరప్ మార్కెట్లో ప్రవేశ పెట్టుకుంటున్నాయి. పాక్ నుంచి యూరప్కు సంవత్సరానికి 9 బిలియన్ డాలర్ల ఎగుమతుల్లో టెక్స్టైల్స్, అపారెల్లు ప్రధానం. పన్ను రహిత భారత ఎగుమతులు పోటీని పెంచుతాయి. పాక్ ఎగుమతుల్లో 66% పన్ను రహితం, సంవత్సరానికి 7 బిలియన్ డాలర్ల టెక్స్టైల్స్ ఎగుమతులే. భారత్-ఈయూ ఒప్పందంతో ఇవి సగానికి పడిపోవచ్చు. కోటి మంది ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉంది. పాకిస్తాన్ కామర్స్ మంత్రి, టెక్స్టైల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భారత డీల్ పాకిస్తాన్కు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు.అమెరికా మార్కెట్ నష్టాన్ని భారతం యూరప్తో భర్తీ చేసుకుంది, ఇక పాకిస్తాన్ యూరప్ ఎగుమతుల కోసం భారత ఎగుమతులతో పోటీ పడాల్సిన పరిస్థితి. ట్రంప్ సంబంధాలు ఆర్థిక లాభాలు ఇవ్వకపోగా, భారత వాణిజ్య వ్యూహం పాక్ వస్త్ర పరిశ్రమను చావుదెబ్బ కొట్టింది.గల్ఫ్ దేశాలు ప్రపంచ ఇంధన వనరుల 40% నియంత్రిస్తున్నాయి. ఈ ఒప్పందం భారత ఇంధన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. వాణిజ్య రక్షణను పెంచుతుంది. గల్ఫ్ దేశాలు ఆయిల్ ఆధారిత ఆర్థిక వ్యవస్థల నుంచి డైవర్సిఫై అవుతున్న సమయంలో, భారత మార్కెట్ వారికి ఆకర్షణీయంగా మారుతోంది. ఇది ద్వైపాక్షిక వ్యాపారాన్ని రెట్టింపు చేసే అవకాశం ఉంది.టారిఫ్ ఆంక్షలు, నిబంధనల సమన్వయం సవాళ్లుగా ఉన్నాయి. అయితే, వ్యూహాత్మక బలం, మ్యూచువల్ లాభాలు చర్చలను వేగవంతం చేస్తాయి. విజయం సాధిస్తే, భారత వాణిజ్యం మెరుగుపడుతుంది. గ్లోబల్ అనిశ్చితుల మధ్య భారత ఆర్థిక స్థిరత్వాన్ని బలపరుస్తుంది.

ఇక ఇవాళ్టి నుంచి గ్రేటర్ 3 కార్పొరేషన్లు

ఎంత జనాభాతో ఏర్పాటు కాబోతున్నాయనే ప్రశ్నలు హైదరాబాద్ నగరవాసుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ప్రస్తుత కార్పొరేటర్ల పదవీకాలం పూర్తవనుండటంతో తర్వాత నగర పాలన ఏ విధంగా ఉండనుందనేటువంటి చర్చ ప్రస్తుతం జరుగుతోంది. **17 ఏళ్ల తర్వాత ప్రత్యేక అధికారి పాలన :** భాగ్య నగరంలో 17 ఏళ్ల తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలన రాబోతుంది. పాలకమండలి లేనప్పుడు మేయర్కు సమాన హోదాలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారులను నియమించి పరిపాలనను నిర్వర్తిస్తుంది. చివరి సారిగా 2008 సెప్టెంబరు 4వ తేదీ నుంచి 2009 డిసెంబరు 4వ తేదీ వరకు ఎస్.పి.సింగ్ కమిషనర్, ప్రత్యేక అధికారి హోదాలో జీహెచ్ఎంసీ పరిపాలన బాధ్యతలను చేపట్టారు. ఆయనకు ముందు అంటే 12 మున్సిపాలిటీలను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేసి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసినప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మొట్టమొదటి కమిషనర్, స్పెషల్ ఆఫీసర్గా సి.వి.ఎస్.కె.శర్మ నియామకం అయ్యారు. ఆయన 2007 ఏప్రిల్ 16వ తేదీ నుంచి 2008 సెప్టెంబరు 4వ తేదీ వరకు పని చేశారు.పాత జీహెచ్ఎంసీలో రమారమి కోటి మంది జనాభా ఉండేది. ప్రస్తుత జీహెచ్ఎంసీ పరిధిలో 1.34కోట్ల మంది జనాభా ఉంది. అప్పుడు 150 డివిజన్లు ఉండగా డివిజన్ల పునర్విభజనలో భాగంగా అవి 253కు పెరిగాయి. పాత నగరంలో జనాభా అధికంగా ఉన్నందువల్ల డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయినట్లుగా అధికారులు వివరిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో విలీనమైన 27 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో జనాభా అంతంతమాత్రమే. పాత గ్రేటర్ హైదరాబాద్తో పోలిస్తే ఆయా స్థానిక సంస్థలు రెట్టింపు విస్తీర్ణంలో ఉన్నాయి. జనాభా మాత్రం 30లక్షలే. వాటి పరిధిలో 47 డివిజన్లు ఏర్పాటయ్యాయి.గతేడాది డిసెంబరు 3వ తేదీన జీహెచ్ఎంసీ 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లతో అతిపెద్ద నగరపాలక సంస్థగా ఆవిర్భవించింది. ప్రస్తుత జీహెచ్ఎంసీని 70లక్షల జనాభాతో కూడిన 6 జోన్లకు పరిమితం చేసి సగటున 35 లక్షల జనాభా ఉండే విధంగా మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లను 3 జోన్ల చొప్పున ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.

జీహెచ్ఎంసీ కార్పొరేషన్ : శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, ఖైరతాబాద్, గోల్కొండ, సికింద్రాబాద్

మల్కాజిగిరి కార్పొరేషన్ (ఎంఎంసీ) : మల్కాజిగిరి, ఎల్బీనగర్, ఉప్పల్

సైబరాబాద్ కార్పొరేషన్ (సీఎంసీ) : కూకట్పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్

రాజధాని హైదరాబాద్ నగర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిన విషయం విదితమే. దీనిలో భాగంగానే బాహ్యవలయ రహదారి(ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న 27 పురపాలికలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేసింది. దాంతో ఓ దశలో జీహెచ్ఎంసీ దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ కానుందనే ప్రచారం జరిగింది. కానీ, పరిపాలనా సౌలభ్యం కోసం దీన్ని మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పరిపాలన సజావుగా సాగేందుకు హైదరాబాద్ పరిధిలో పోలీసు, పురపాలక శాఖల సరిహద్దులు ఒకేవిధంగా ఉండేలా చూడాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవలే రాజధాని పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరించింది. హైదరాబాద్ పరిధిని పెంచడంతో పాటు రాచకొండను మల్కాజిగిరిగా మార్చనున్నట్లుగా సమాచారం.

రైతు భరోసా డబ్బుల విడుదలకు ముహూర్తం ఫిక్స్

✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలోని రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. పంటల సీజన్ మొదలై నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయం రాకపోవడంతో రైతులు నిరాశలో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని, పెట్టుబడి కోసం అప్పులు తెచ్చుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందిస్తే పంట కోసం ఉపయోగపడతాయని కోరుతున్నారు. జనవరిలోనే రైతు భరోసా నిధులను జమ చేయాల్సి ఉండగా.. ప్రభుత్వం జాప్యం చేస్తూ వస్తోంది. దీంతో రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రైతు భరోసా నిధులపై కీలక అప్డేట్ వచ్చింది. రాష్ట్రంలో ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయి. నేటితో ప్రచారానికి తెరపడగా.. ఈ నెల 11న పోలింగ్ జరగనుంది. ఇక 13వ తేదీన కౌంటింగ్ ముగియనుంది. దీంతో కౌంటింగ్ ముగియగానే వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయనుందని తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే ప్రక్రియ మొదలుపెట్టినట్లు సమాచారం. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద నిధుల కొరత ఏర్పడింది. దీంతో బహిరంగ మార్కెట్లో నిధులను సమీకరించుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఆర్బీఐ నుంచి రూ.9 వేల కోట్ల రుణం కోసం ఇండెంట్ పెట్టకున్నారు. ఈ నెల 10న ఆర్బీఐ నిర్వహించే ఈవేలం ద్వారా ప్రభుత్వం రూ.9 వేల కోట్ల నిధులను సమీకరించనుంది. దీంతో మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు రైతులకు అందనున్నాయని చెప్పవచ్చు. ఒక్కొ ఎకరానికి రూ.6 వేల చొప్పున జమ చేయనుంది.

మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి ప్రచారం చేశారు. ఇక మంత్రులు కార్పొరేషన్లలో మకాం వేసి తిరిగారు. అయితే మున్సిపల్ ఎన్నికలకు ముందే రైతు భరోసా జమ చేయాలని ప్రభుత్వం భావించింది. కానీ నిధుల కొరత వల్ల జాప్యం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. జనవరిలో సంక్రాంతికి ముందు వీటిని ఇవ్వాల్సి ఉండగా.. శాటిలైట్ సర్వే వల్ల ఆలస్యమైంది. కానీ ఇటీవల అగ్రికల్చర్ యూనివర్సిటీ పంట సాగవుతున్న భూములను శాటిలైట్ సర్వే ద్వారా గుర్తించి ప్రభుత్వానికి రిపోర్ట్ అందించింది. ఈ రిపోర్ట్ ఇప్పటికే వ్యవసాయశాఖకు అందింది. దాదాపు 10 శాతం భూముల్లో పంట సాగవ్వడం లేదని తేలినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో ఈ భూములకు రైతు భరోసా నిలిపివేయనున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

కాంగ్రెస్ ఆదరణ చూసి బీఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆరోపణ
- కాంగ్రెస్ జెండాలతో రెపరెపలాడిన దేవరకద్ర
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

✍ జయభేరి, దేవరకద్ర :

కాంగ్రెస్ పార్టీ ఆదరణ చూసి బిఆర్ఎస్, బిజెపి పార్టీలు చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాయని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆరోపించారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సోమవారం పెద్ద ఎత్తున భారీ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే, అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేద్దామని ఈ సందర్భంగా మున్సిపాలిటీ ప్రజానీకానికి ఎమ్మెల్యే జియంఆర్ సూచించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గం లోని 3 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమ వ్యక్తపరిచారు.

దేవరకద్ర మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో దేవరకద్ర మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలలోకి వెళ్తే, ప్రతి ఒక్కరూ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల సంతోషంగా ఉన్నారని, అందుకే మరోసారి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపు తున్నారన్నారు. ప్రజలల్లో ప్రజా ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి, ఓర్వలేక బిఆర్ఎస్, బిజెపి లు చీకటి ఒప్పందం చేసుకున్నారని, రేపు జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు ఓటుతో ప్రజలే బుద్ధి చెప్తారని, మీరేన్ని కుట్రలు చేసిన ప్రజల ఆశీర్వాదంతో దేవరకద్ర మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బైక్ ర్యాలీకి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది

- ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి
- చివరి రోజు ప్రచారంలో గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన పార్టీల అభ్యర్థులు
- మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

✍ జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 9:

మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారానికి చివరి రోజు కావడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మేడ్చల్, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే లు మల్లారెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి లు పర్యటించి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 ఏళ్ల బిఆర్ ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడే బిఆర్ ఎస్ పార్టీని మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణే విజయానికి నిదర్శమని వారు స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలు కైవసం చేసుకుంటుంది

- లాల్ గడి మలక్ పేట్ లో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి
- కాంగ్రెస్ చైర్ పర్సన్ అభ్యర్థిగా : కంఠం శిరీష కృష్ణారెడ్డి

✍ జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 9:

గత 2 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందని, మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉన్న 9 స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మేడ్చల్ నియోజకవర్గంలోని ఎల్లంపేట్, మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీలతో పాటు చేవేళ్ల నియోజక వర్గంలోని వికారాబాద్, తాండూర్, పరిగి మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచి ఛైర్మన్ పీఠాలను దక్కించుకుంటామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గత రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ వైపు ఉన్నారని, మున్సిపల్ పోరులో కాంగ్రెస్ భారీ మెజార్టీ తో విజయం సాధిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, కొలన్ హన్మంత్ రెడ్డి, సాయిపేట శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 70 నీ తక్షణమే రద్దు చేయాలి

- ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐలఐఎల్ పి, ఏఐఎల్ యూ డిమాండ్

✍ జయభేరి, భద్రాచలం, ఫిబ్రవరి 9 :

భద్రాచలం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో సీనియర్ న్యాయవాదుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 70 నీ తక్షణమే రద్దు చేయాలి. గత 30 సంవత్సరాల క్రితం ఏజెన్సీ డివిజనల్ ఆఫీసర్స్ వారి వద్ద సివిల్ కేసులో నడిపేవారు. వారు ప్రతి రోజు ప్రజల యొక్క ఫిర్యాదులు విధి నిర్వహణలో భాగంగా డివిజనల్ ఆఫీసర్ అన్ని గ్రామాలు మరియు మండల కేంద్రంలో పర్యటనలు చేస్తా ఉంటారు.కాబట్టి ప్రభుత్వం అప్పుడు 406జీవోను తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ ప్రజల కోసం వారి యొక్క సౌకర్యం కోసం ఏజెన్సీలో మొబైల్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఏజెన్సీ డివిజన్ అధికారులు ఆర్టీవో కోర్టు నిర్వహణలో మండల కేంద్రాల్లో డివిజన్లో మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు పర్యటనలకు వచ్చినప్పుడు కోర్టును వాయిదాలు వేసి వారి యొక్క పర్యటనలో ఉండేవారు. దీనివల్ల కచ్చిదారులకు న్యాయవాదులకు తీవ్రమైన ఇబ్బందులు జరుగుతున్నాయి.అదేవిధంగా కేసుల విషయంలో కూడా తీవ్రమైన జాప్యం జరగటం వల్ల కక్షిదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. 29 ఏజెన్సీ మండలాలకు మొబైల్ కోర్టు ఏర్పాటు చేయడం ద్వారా దానికి ప్రత్యేకమైన న్యాయమూర్తిని నియమించడం ద్వారా ఏజెన్సీలో ప్రజలకు సత్వర నయం జరుగుతోంది . గత 30 సంవత్సరాల క్రితం జరిగే న్యాయపక్రియ మరల వారికే అప్పగించడం ఇది చాలా సూచనయం శోచనీయం భద్రాచలం ఏజెన్సీ డివిజనల్ కోర్టుకు వచ్చే కక్ష దారులు సుదూరా ప్రాంతాల నుంచి రావడం వల్ల కోర్టు సరిగా నడకపోవడం వల్ల తక్షణ న్యాయం అందకపోవటం వల్ల తీవ్రమైన ఇబ్బందులకు ఎదురవుతున్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎలాగైతే మొబైల్ కొట్టారువించబడుతుందో పూర్తిస్థాయి బడ్జెట్ ని కేటాయించి పూర్తిస్థాయి స్టాఫ్ అని కూడా నియమించి మరల ట్రైనింగ్ ఆఫీసర్ ని మొబైల్ కోర్టు నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్,రావి రామ్మోహన్రావు,అవులూరి సత్యనారాయణ,సాధనపల్లి సతీష్, టీ చైతన్య,బండారు అరుణ్ చందు, పేరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

11వ వార్డులో బీజేపీ ఇంటింటి ప్రచారం

- వాడు అభివృద్ధి ధ్యేయం - దామరంచ దయానంద్

✍ జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 09 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 11వ వార్డులో బిజెపి బల పరిచిన కౌన్సిలర్ అభ్యర్థి దామరంచ దయానంద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ద్వారానే అభివృద్ధి సాధ్యమని 11 వ వార్డు ప్రజలు బిజెపికి ఓటు వేసి మమ్మల్ని భారీ మెజార్టీతో గెలిపించాలని దేశంలో నరేంద్ర మోడీ సారథ్యంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని 11వ వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి బిజెపి ప్రభుత్వం కృతనిచ్చేయంతో ఉందని, ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

గొర్లివానిపాలెం జెఎన్ఆర్ఎం కాలనీలో ఉచిత వెద్య శిబిరం

✍ జయభేరి, పరవాడ:

పరవాడ మండలం బసవతారకరామా నగర్ గొర్లివానిపాలెం గ్రామం నందు గల జెఎన్ఆర్ఎం కాలనీలో లో 43 వ బ్లాక్ నందు అపొస్తలిక్ చర్చ్ మినిస్ట్రీస్ మరియు ఏసీమ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాస్టర్ జోసఫ్ పాల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది.

బసవతారకరామా నగర్, చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఈ వైద్య శిబిరం నందు ఉచితముగా అందించు వైద్యసేవలను ఉపయోగించుకున్నారు.

పాస్టర్ జోసఫ్ పాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంను గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లి అమ్మలు గోపి చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కంటి సమస్యలకు, దంత సమస్యలకు మరియు కొన్ని రకముల రక్త పరీక్షలు, ఊపిరితిత్తుల నాణ్యత మరియు శ్వాస పరీక్షలు ఉచితముగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్, గాజువాక , కేర్ హాస్పిటల్ , వి డెంటల్ హాస్పిటల్, గాజువాక, సిప్లా ప్రైవేట్ లిమిటెడ్ పాల్గొని వీరందరు ప్రజలకు నాణ్యమైన మరియు ఉచిత వైద్యం అందించడం జరిగింది. అలాగే క్యాంప్ అనంతరం ఆపరేషన్ అవసరమగు వారికి డా. యన్.టి.ఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత కంటి శుక్లం (కాటరాక్ట్) ఆపరేషన్ లకు గాజువాక వాసన్ ఐ కేర్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళడం జరిగిందని నిర్వాహకులు తెలియజేసారు.

బుల్లెట్ నడిపిన ఎమ్మెల్యే

- దేవరకద్ర, భూత్పూర్ లలో కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ
- చివరి రోజు.. కాంగ్రెస్ జోరు

✍ జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లో సోమవారం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార పర్వం చివరి రోజు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించింది. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర, భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ ఈ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమాలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా మున్సిపాలిటీ కేంద్రాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుల్లెట్ బండి నడిపి ఎమ్మెల్యే జీఎంఆర్ వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు జెండాలు చేత పట్టుకొని పెద్ద ఎత్తున నినాదాలు ఇస్తూ పాల్గొన్నారు. వారికి తగ్గట్టు ఎమ్మెల్యే జిఎంఆర్ కూడా బుల్లెట్ బండి నడిపి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. దీంతో పార్టీ నాయకుల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ కొత్త జోష్ నింపారు.

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఎంపీ డీకే అరుణమ్మ రోడ్ షో

✍ జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ, మహబూబ్ నగర్ పార్లమెంటు కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి,దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలకు వచ్చేవి అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులే అని అన్నారు. బిజెపిని గెలిపిస్తేనే మున్సిపాలిటీ మరియు కేంద్రం డబుల్ ఇంజన్ తో మన దేవరకద్ర అభివృద్ధి చెందుతుందని ప్రజలకు తెలియజేశారు.రైల్వే అండర్ బ్రిడ్జ్ అరుణమ్మ దృష్టికి తీసుకెళ్తే అరుణమ్మ కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేశారన్నారు. కానీ ఎమ్మెల్యే తాను మంజూరు చేయించానని అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్లకు కూడా కేంద్ర ప్రభుత్వమే నిదులు ఇస్తుందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎన్నికల ఇంచార్జ్ రవికుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివశంకర్, కౌన్సిలర్ అభ్యర్థులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

✍ జయభేరి, బేతంచేర్ల :

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్ డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్ సందర్భంగాఎంపీడీవో ఫజల్ రహిమాన్,ఏపీవో విజయ రాణి,లకు వినతి పత్రాన్ని అందజేశారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన విధాన వివి, రామ్, జీ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కూలీలకు మేలు చేసే పథకాన్ని కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్,సిపిఐ నాయకులు బాలు, మధు, రవి, గోపి, పెంచలయ్య, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు భూసేకరణ అడుగులు

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 9 :

హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం పనులపై కీలక అప్డేట్ వచ్చింది. ఈ భాగానికి త్వరలో టెండర్లు పడనుండగా.. 1,895 హెక్టార్ల భూసేకరణ జరగాల్సి ఉంది. వీటితో పాటు.. ఆర్మూర్‌మంచిర్యాల, మహబూబ్‌నగర్ మార్గాల్లో 1,372 హెక్టార్లకు గానూ కేవలం 255 హెక్టార్లే పూర్తయ్యాయి. భూసేకరణ ప్రక్రియ వేగవంతమైతేనే ఎన్‌హెచ్‌ఏఐ పనులు పట్టాలెక్కనున్నాయి. తెలంగాణ గేమ్ ఛేంజర్‌గా హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని మౌలిక సదుపాయాల కల్పనలో అత్యంత కీలకమైన ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం పనులకు సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ భావిస్తోంది. ఆర్‌ఆర్‌ఆర్‌తో పాటు పలు జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణే ప్రధాన అడ్డంకిగా మారింది.హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం పనులు ప్రారంభించేందుకు ఎన్‌హెచ్‌ఏఐ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 1,895 హెక్టార్ల భూమి అవసరం. కాగా ఇప్పటికే 1,862 హెక్టార్లకు సంబంధించి 3డీ నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. భూసేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకోవడంతో.. మరోసారి టెండర్లను ఆహ్వానించేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చితే నగరం చుట్టూ రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి.రాష్ట్రంలో కేవలం రీజినల్ రింగు రోడ్డే కాకుండా, మరిన్ని కీలక జాతీయ రహదారుల పనులు కూడా భూసేకరణ గండం దాటాల్సి ఉంది. ఆర్మూర్ నుండి మంచిర్యాల వరకు, మహబూబ్‌నగర్ పరిధిలో పనులు ప్రారంభం కావాల్సి ఉంది. జగిత్యాల మంచిర్యాల, మహబూబ్‌నగర్ గూడెబల్లూర్, ఆర్మూర్ జగిత్యాల, జగిత్యాల కరీంనగర్ ప్రాజెక్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నాలుగు రహదారుల కోసం మొత్తం 1,372 హెక్టార్ల భూమి అవసరం. ఇప్పటి వరకు కేవలం 255 హెక్టార్లు మాత్రమే సేకరించారు. మిగిలిన భూసేకరణ వివిధ దశల్లో పెండింగ్‌లో ఉండటం ప్రాజెక్టుల నిర్మాణం ఆటంకంగా మారింది.జగిత్యాలకరీంనగర్ రహదారి విస్తరణకు సంబంధించి రైల్వే శాఖ నుంచి రావాల్సిన అనుమతులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. మరోవైపు, ఈ రహదారుల పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తి అయింది. పనుల పర్యవేక్షణ కోసం త్వరలోనే కన్సల్టెన్సీ సంస్థలను ఎంపిక చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ డిసైడ్ అయింది. భూసేకరణ కొలిక్కి వస్తేనే కన్సల్టెన్సీల నియామకం, క్షేత్రస్థాయి పనులకు అడ్డంకులు తొలిగిపోతాయని అధికారులు చెబుతున్నారు.ఈ ప్రాజెక్టుల కోసం భారీ నిధులను కేటాయించినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను ఎంత వేగంగా పూర్తి చేస్తుందనే దానిపైనే వీటి భవితవ్యం ఆధారపడి ఉందని నిపుణులు చెబుతున్నారు. భూసేకరణ పూర్తయి, క్లియరెన్స్ లభిస్తేనే కాంట్రాక్టర్లు పనులు మొదలుపెట్టే అవకాశం ఉంటుందన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే తెలంగాణ ఆర్థిక ముఖచిత్రం మారడమే కాకుండా.. జిల్లాల మధ్య కనెక్టివిటీ కూడా పెరుగుతుందని అంటున్నారు.

బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధికి పెద్దపీట

- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి
- కొత్తకోటలో బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ
- హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల, రాష్ట్ర నాయకుడు అభిలాష్

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగ చివరి రోజు సోమవారం బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో కారు గుర్తు అభ్యర్థులకు మద్దతుగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు అభిలాష్ ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నారు. ర్యాలీకి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు పలికారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కార్యక్రమాలు ఉద్దేశించి ప్రసంగించారు. కేసీఆర్ సహకారంతో కొత్తకోట మున్సిపాలిటీ గా చేసుకొని 50 కోట్ల నిధులతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. బస్టాండ్ ను అభివృద్ధి చేసాం,కేసీఆర్ సహకారంతో కొత్త కోట పట్టణానికి యాభై పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసుకున్నాం అన్నారు. రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ కొత్తకోటకు చేసింది ఏమి లేదని ఆయన విమర్శించారు. కొత్తకోట ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు.కేసీఆర్ సైన్యం కారుగుర్తు అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ఆల కోరారు.

కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జ్ డిసిపి

జయభేరి, మేడ్చల్ :

ఎల్లంపేట్ మున్సిపల్ ఎన్నికల సామాగ్రి పంపిణి, కౌంటింగ్ సెంటర్ ను మేడ్చల్ జోన్ ఇంచార్జ్ డిసిపి సాయి మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని కౌంటింగ్ సెంటర్ కు వచ్చే ఏజెంట్లు ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్ కు సెల్ ఫోన్లు, వాటర్ బాటిల్స్ అనుమతి లేదని ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. కౌంటింగ్ అనంతరం ఎలాంటి ర్యాలీలు, జూలూస్ లకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. పోలింగ్ ఏర్పాట్ల పై సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పురుషోత్తం, మేడ్చల్ జోన్ ఏసీపీ శంకర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి, మేడ్చల్ సిఐ సత్యనారాయణ, ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 09 :

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం దిష్టికుంభం, స్వామివారి కళ్యాణం అనంతరం సూర్యుని ఎదుర్కోలు, బలిహారం అగ్నిగుండం తొక్కుట, ఎల్లమ్మకు పుట్ట కమ్ముట కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం బండ్ల బోనాలు, సాయంత్రం పుట్ట బంగారం తెచ్చుట, రాత్రి మల్లన్న స్వామి చరిత్ర భాగవతం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని దాత వెంకటాపూర్ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి నిర్వహించారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్టిఐ కమిషనర్

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గుండెబోయిన సాయి యాదవ్, సర్పంచ్ బానోతు బుల్లి వీరన్న నాయక్, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ఉపసర్పంచ్ హేమలత సాయి మల్లేష్, పూజారి శిగమూగే మల్లయ్య, గుడి పంతులు బ్రహ్మయ్య, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు, మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు బాలు యాదవ్, శ్రీనివాస్, గుండెబోయిన మల్లేశం, ఐలేష్, శివలింగం, గుండెబోయిన భరత్, రాజు, డాక్టర్ బాలయ్య, కసరబోయిన చంద్రయ్య, కసరబోయిన కనకరాజు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లోకల్ ఎన్నికల్లోనూ సోషల్ మీడియానే

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 9 :

తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు ఇప్పుడు కేవలం గల్లీల్లో తిరుగుతూ ఓట్లు అడిగే సంప్రదాయంతో పాటు ఇప్పుడు సోషల్ మీడియాను వాడేస్తున్నారు స్థానిక నేతలు. ప్రతి ఓటరు చేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు ఒక పోలింగ్ బూత్ గా, ప్రతి వాట్సాప్ గ్రూపు ఒక ప్రచార సభ గా మారిపోయింది. ఈ డిజిటల్ విప్లవం స్థానిక సంస్థల ఎన్నికల్లో సరికొత్త పోకడలను తీసుకువస్తోంది. ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే మైకుల హోరు, గోడ పత్రికల హడావుడి ఉండేది. కానీ ఇప్పుడు అభ్యర్థులు తమ వార్డు పరిధిలో పాపులర్ అయిన లోకల్ ఇన్ఫ్లుయెన్సర్లు, యూట్యూబ్ ఛానళ్లపై ఆధారపడుతున్నారు. మన వార్డు అభ్యర్థి.. మన మనిషి అంటూ సాగే 60 సెకన్ల ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ ఓటర్లపై బలమైన ముద్ర వేస్తున్నాయి. ముఖ్యంగా యువతను ఆకట్టుకోవడానికి సినిమా పాటల పేరడీలు, మాస్ డైలాగులతో అభ్యర్థులు తమను తాము హీరోలుగా ప్రొజెక్ట్ చేసుకుంటున్నారు.ప్రతి వార్డుకు ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులు వెలిశాయి. అభ్యర్థులు డిజిటల్ వార్ రూమ్స్ ఏర్పాటు చేసుకుని పెయిడ్ వాలంటీర్ల ద్వారా నిరంతరం మెసేజ్‌లు పంపిస్తున్నారు. వార్డులోని డ్రైనేజీ సమస్యలు, రోడ్ల పరిస్థితిపై ప్రత్యర్థి పార్టీల వైఫల్యాలను ఎండగడుతూ గ్రాఫిక్ కార్డ్స్, షార్ట్ వీడియోలను వైరల్ చేస్తున్నారు. ఇది ఎంత వేగంగా జరుగుతోందంటే, ప్రత్యర్థి ఒక విమర్శ చేసేలోపే దానికి కౌంటర్ వీడియో గ్రూపుల్లో ప్రత్యక్షమవుతోంది. ఈ ఎన్నికల్లో 'ట్రోలింగ్' అతిపెద్ద ఆయుధంగా మారింది. ప్రత్యర్థి అభ్యర్థి గతంలో వేరే పార్టీలో ఉన్నప్పుడు చేసిన ప్రసంగాలు, ఇచ్చిన హామీలు నెరవేర్చని వీడియోలను వెలికితీసి మీమ్స్ రూపంలో ప్రచారం చేస్తున్నారు. నాడు అలా.. నేడు ఇలా అంటూ అభ్యర్థుల ద్వంద్వ ప్రమాణాలను ఎండగట్టడం ఓటర్లలో గందరగోళాన్ని, చర్చను రేపుతోంది. వ్యక్తిగత విమర్శలు, మార్ఫింగ్ ఫోటోలు కూడా ఈ డిజిటల్ పోరులో భాగం కావడం ఆందోళన కలిగిస్తోందిఒకప్పుడు ఎన్నికల ముందు ఇచ్చే మద్యం, డబ్బు నాడిని నిర్ణయించేవి. కానీ ఇప్పుడు డిజిటల్ ప్రచారం ఓటరు ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేస్తోంది. స్మార్ట్‌ఫోన్ చూస్తూ అభ్యర్థి వ్యక్తిత్వం, సామాజిక స్పందనను ఓటరు బేరీజు వేసుకుంటున్నాడు. ముఖ్యంగా అర్బన్ ఓటరు టీవీ వార్తల కంటే సోషల్ మీడియాలో వచ్చే వైరల్ కంటెంట్‌నే ప్రామాణికంగా తీసుకుంటున్నట్లు విశ్లేషణలు చెబుతున్నాయి. ఇది సంప్రదాయ పార్టీల కంటే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్న స్వతంత్ర అభ్యర్థులకు, చిన్న పార్టీలకు కలిసి వచ్చే అంశం. డిజిటల్ వార్‌లో ఉన్న ప్రధాన లోపం ఫేక్ న్యూస్ .ప్రత్యర్థిపై బురద చల్లడానికి తప్పుడు వార్తలను సృష్టించి వైరల్ చేస్తున్నారు. ఎన్నికల సంఘం సోషల్ మీడియాపై నిఘా పెంచినా, లోకల్ వాట్సాప్ గ్రూపుల్లో జరిగే ప్రచారాన్ని అడ్డుకోవడం సవాల్‌గా మారింది. అభ్యర్థులు తమ ప్రచార ఖర్చులో దాదాపు 3040 శాతం కేవలం డిజిటల్ మార్కెటింగ్ ,సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ కోసమే వెచ్చిస్తుండటం ఈ డిజిటల్ దండయాత్ర తీవ్రతకు అద్దం పడుతోంది. గల్లీలో గెలవాలంటే ఇప్పుడు కేవలం గుమ్మం తొక్కితే సరిపోదు.. ఓటరు ఫోన్ స్క్రీన్‌పై నిరంతరం కనిపిస్తూ ఉండాలి. ఈ వైరల్ రాజకీయం ఎన్నికల ఫలితాలను ఎలా తారుమారు చేస్తుందో చూడాలి.

గొల్లగుంట ముస్లిం స్మశానవాటిక ప్రహరీ నిర్మాణంలో అధికారులు జాప్యం

- ఎంపీడీఓకు మైనార్టీ ప్రజల ఫిర్యాదు

జయభేరి, పరవాడ :

పరవాడ మండలంలోని రావాడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గొల్లగుంట గ్రామ ముస్లిం స్మశానవాటికకు ప్రహరీ గోడ నిర్మాణం విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ స్థానిక ముస్లిం మైనార్టీ ప్రజలు సోమవారం పీజీఆర్ఎస్ ద్వారా ఎంపీడీఓ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. రావాడ గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని అమలు చేయకుండా పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆరోపించారు. పరిధి కారణం చూపుతూ పంచాయతీ తీర్మానం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. గొల్లగుంట గ్రామానికి ఆనుకుని ఉన్న అచ్యుతాపురం మండలం నడింపల్లి సర్వే నెం. 2లో సుమారు 67 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న ఈ స్మశానవాటికలో వందల ఏళ్లుగా ఖనన కార్యక్రమాలు జరుగుతున్నాయని ముస్లిం ప్రజలు తెలిపారు. గతంలో స్మశానవాటికకు త్రాగునీటి బోరు, రహదారి, సోలార్ విద్యుత్ దీపాలు, కొబ్బరి మొక్కల నాటడం వంటి మౌళిక వసతులు రావాడ గ్రామపంచాయతీ ద్వారా కల్పించబడినట్లు, ఇందుకు ప్రభుత్వ నిధులు ఖర్చు చేసినట్లు పంచాయతీ రికార్డుల్లో స్పష్టంగా ఉందని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ అధికారులు పంచాయతీ తీర్మానం అందిన వెంటనే పనులు ప్రారంభిస్తామని లిఖితపూర్వకంగా తెలిపినప్పటికీ ఇప్పటికీ అమలు జరగకపోవడం విచారకరమని వారు అన్నారు. కేటాయించిన నిధులను ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు వినియోగించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గొల్లగుంట ముస్లిం మైనార్టీ ప్రజలు డిమాండ్ చేశారు.

ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
- భూత్పూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ లో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమం ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే, అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.

ఎల్లుండి జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, అభివృద్ధికి అండగా ఉండాలని భూత్పూర్ మునిసిపాలిటీ ప్రజానీకాన్ని ఎమ్మెల్యే కోరారు.గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోలేదని, భూత్పూర్ పట్టణంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని గత ప్రభుత్వ తీరుపై, మాజీ ఎమ్మెల్యే వైఖరి పై తీవ్రస్థాయిలో విరుచుపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి, మున్సిపాలిటీలోని సమస్యలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు వ్యవస్థను మెరుగుపరచామని, ఇటీవల 20 కోట్ల నిధులతో మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి భూత్పూర్ మున్సిపాలిటీలో అన్ని తండాలకు బీటీ రోడ్లు వేసామని సిగ్గుగా అబద్ధాలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని తండాలకు ఆరున్నర కోట్లు వెచ్చించి, కాంగ్రెస్ ప్రభుత్వం తండాలకు రోడ్లు వేసిందని అన్నారు.మీ అందరి ఆశీస్సులతో మున్సిపాలిటీ లోని 10కి, 10 స్థానాలు గెలుచుకుని, భూత్పూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ గారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వారసురాళ్లా మజాకా? చిరంజీవి, రవితేజ ఫ్యూచర్ మొత్తం కూతుర్ల చేతుల్లో..

కేవలం వారసురాళ్లుగా పేరు కోసమే కాకుండా, తమ తండ్రుల కెరీర్‌ను మలుపు తిప్పే బాధ్యతను భుజాన వేసుకుంటున్నారు. ఒకరు తండ్రి కోసం బ్లాక్ బస్టర్ సినిమా నిర్మిస్తే, మరొకరు తండ్రి కమ్‌బ్యాక్ కోసం డే అండ్ నైట్ కష్టపడుతున్నారు. ఇంకొకరు ఏకంగా తండ్రి దర్శకత్వంలోనే కథానాయికగా మెరవబోతున్నారు. నమ్మకం, వారసత్వం, కుటుంబ బంధం.. ఇలా అన్ని విలువల కలయికగా సాగుతున్న ఈ 'తండ్రీకూతుళ్ల' సినీ ప్రయాణం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కొత్త ట్రెండ్‌లో అందరికంటే ముందుగా మెగాస్టార్ చిరంజీవి కుటుంబం నిలిచింది. చిరంజీవి కుమార్తె సుష్మిత కొణిదెల నిర్మాణ రంగంలో ఇప్పటికే తన సత్తా చాటుతున్నారు. తాజాగా ఆమె తన తండ్రి హీరోగా 'మన శంకర వర ప్రసాద్' అనే సినిమాను నిర్మించారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది. తండ్రి పేరు మీదనే ఉన్న ఈ సినిమాకు కుమార్తె నిర్మాతగా వ్యవహరించడం విశేషం. వినోదంతో పాటు కుటుంబ భావోద్వేగాలను పండించిన ఈ సినిమా మెగాస్టార్ కెరీర్ లో మరో బ్లాక్ బస్టర్ గా నిలిచింది. తండ్రి వారసత్వాన్ని కుమార్తె బాధ్యతగా ముందుకు తీసుకెళ్లిన తీరు అందరినీ ఆకట్టుకుంది. దర్శకుడు గుణశేఖర్ కూడా తన కెరీర్ లో ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన కుమార్తె నీలిమ గుణ నిర్మాతగా 'యూఫోరియా' అనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. గతంలో కొన్ని పరాజయాలు ఎదురైనప్పటికీ, తన కుమార్తె ఇచ్చిన ధైర్యంతో గుణశేఖర్ ఒక సరికొత్త జానర్ ను ఎంచుకున్నారు. సారా, భూమిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. కథనం ఎంతో కొత్తగా ఉందని, దర్శకుడిగా గుణశేఖర్ మళ్ళీ తన ఫామ్ లోకి వచ్చారని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తండ్రి విజన్ ను నమ్మి నీలిమ గుణ ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మాస్ హీరో రవితేజ ప్రస్తుతం తన కెరీర్ లో వరుస ఫ్లాపులతో కాస్త ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ఆయన కుమార్తె మోక్షధ రంగంలోకి దిగారు. రవితేజ కొత్త సినిమా 'ఇరుముడి' నిర్మాణ వ్యవహారాలను ఆమె స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. తండ్రిని మళ్ళీ సక్సెస్ ట్రాక్ ఎక్కించేందుకు మోక్షధ తనవంతు ప్రయత్నం చేస్తున్నారు. తన తండ్రి కోసం కుమార్తె ఇంతగా శ్రమిస్తుండటం మాస్ రాజా అభిమానులకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. ఈ సినిమా రవితేజ కెరీర్ కు అత్యంత కీలకం కావడంతో అందరి దృష్టి ఈ ప్రాజెక్ట్ పైనే ఉంది.

యాక్షన్ కింగ్ అర్జున్ మరో అడుగు ముందుకేసి తన కుమార్తె ఐశ్వర్య అర్జున్ ను తన దర్శకత్వంలోనే హీరోయిన్ గా పరిచయం చేస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్ లో వస్తున్న 'సీతా పయనం' ఈ వారం థియేటర్లలోకి రాబోతోంది. నిన్నవిడుదలైన ఈ సినిమా ట్రైలర్ కు సోషల్ మీడియాలో భారీ స్పందన లభించింది. తండ్రి దర్శకుడిగా, కుమార్తె హీరోయిన్ గా చేస్తున్న ఈ క్రేజీ ప్రయోగం ఏ రేంజ్ లో సక్సెస్ అవుతుందోనని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2026లో కనిపిస్తున్న ఈ ట్రెండ్ తెలుగు సినిమా పరిశ్రమలో ఒక హెల్తీ వాతావరణాన్ని సృష్టిస్తోంది. తండ్రులకు తోడుగా కుమార్తెలు నిలబడటం వల్ల సినిమాల్లో కొత్త ఆలోచనలు, బాధ్యతాయుతమైన నిర్మాణం కనిపిస్తోంది.

అన్నదమ్ముల కథేనా?

అగ్ర హీరో పవన్‌కల్యాణ్ కొత్త సినిమా అప్‌డేట్స్ గురించి ఆయన అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో పవన్‌కల్యాణ్ ఓ సినిమా చేయబోతున్నట్లు ఇటీవలే అధికారిక ప్రకటన వెలువడింది. జైత్రరామ్ మూవీస్ పతాకంపై రామ్ తాళ్లూరి ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఈ ఏడాది ద్వితీయార్థంలో ఈ సినిమా పట్టాలెక్కనున్నట్లు సమాచారం. తాజాగా ఈ సినిమా కథాంశం గురించి ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇదని, ఇందులో యువ అగ్ర హీరో ఒకరు భాగం కాబోతున్నారన్నది ఆ వార్తల సారాంశం. ఇప్పటికే సదరు యువ హీరోతో సంప్రదింపులు పూర్తయ్యాయని, అతను సినిమాలో భాగం కావడానికి సంతోషంగా అంగీకరించారని ఫిల్మ్‌నగర్ టాక్. అయితే ఈ వార్తల్లో నిజానిజాలేమిటో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ఇదిలావుండగా పవన్‌కల్యాణ్ తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతున్నది.

ఆ అమ్మాయా ఎవరో తెలుసా..!

సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది ఈ అమ్మడు. ఇంతకూ ఆమెను గుర్తుపట్టడం కొంచం కష్టమే.. ఇప్పుడు ఆమె హాట్ బ్యూటీగా టాలీవుడ్ లో రచ్చ లేపుతోంది. ఇంతకూ ఆమె ఎవరంటే.. పై ఫొటోలో ఉన్న చిన్నది ఎవరో కాదు.. హాట్ బ్యూటీ అషు రెడ్డి. ఈ అమ్మడు గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. యాంకర్ గా పలు ఇంటర్వ్యూలతో పాపులర్ అయ్యింది ఈ క్రేజీ బ్యూటీ. ముఖ్యంగా టాలీవుడ్ సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో చేసిన ఇంటర్వ్యూతో బాగా పాపులర్ అయ్యింది ఈ హాట్ బ్యూటీ. దాంతో ఈ చిన్నదాని పేరు బాగా వైరల్ అయ్యింది. రామ్ గోపాల్ వర్మతో బోల్డ్ గా ఇంటర్వ్యూ చేసి పాపులర్ అయ్యింది. ఆ క్రేజ్ తోనే బిగ్ బాస్ హౌస్ లోకి అడుగుపెట్టింది ఈ హాట్ బ్యూటీ. బిగ్ బాస్ లో తనదైన ఆటతోపాటు అందాలతో ప్రేక్షకులను మెప్పించింది. ఆషు కొన్ని సినిమాల్లోనూ నటించింది. చిన్న చిన్న పాత్రలు చేసింది కానీ హీరోయిన్ గా మాత్రం చేయలేదు. ఇక బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ బ్యూటీకి సినిమా ఆఫర్స్ వస్తాయని అంతా అనుకున్నారు. కానీ ఆమెకు అంతగా ఆఫర్స్ రాలేదు. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈ అమ్మడు వరుసగా షోలు చేస్తూ ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం పలు ఇంటర్వ్యూలు చేస్తూ బిజీగా ఉంది. అలాగే సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అలరిస్తుంది ఈ హాట్ బ్యూటీ. ఈ అమ్మడు లేటెస్ట్ పిక్స్ నెట్టింట వైరల్ గా మారాయి.

కుర్రాళ్ల దిల్ క్రష్ ఈ అమ్మడు..

ఆమె మరెవరో కాదండి.. హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే. 1995 మే 6న మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో జన్మించిన ఆమె.. మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. యారియన్ 2 సినిమాతో నటిగా హిందీ సినీపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత ఛాంపియన్ అనే సినిమాలో అతిథి పాత్రలో నటించింది. 2024లో రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో కథానాయికగా తెలుగు తెరకు పరియమైంది. ఈ మూవీతో ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించింది. మూవీ ఫ్లాప్ అయినప్పటికీ ఆమెకు మంచి ఫేమ్ వచ్చింది. ఆ తర్వాత తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటూ తెలుగులో బిజీ హీరోయిన్ గా మారిపోయింది. కానీ ఈ బ్యూటీకి ఇప్పటివరకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు. చివరగా రామ్ పోతినేని సరసన ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాలో కనిపించింది ఈ అమ్మడు. తాజాగా ఈ బ్యూటీ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. సింపుల్ గ్లామర్ లుక్స్ లో కట్టిపడేస్తుంది భాగ్య శ్రీ. క్రీమ్ అండ్ లైట్ మెరూన్ కాంబినేషన్ లో ఒక లాంగ్ ఫ్రాక్ ధరించి కనిపించింది. ప్రస్తుతం ఆమె లెనిన్ చిత్రంలో నటిస్తుంది.

వాలంటైన్స్ వీక్ స్పెషల్.. ఈ వారం ఓటీటీల్లో సూపర్ హిట్ సినిమాలు..

వాలంటైన్స్ వీక్ వచ్చేసింది. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వారం కొన్ని ఆసక్తికర సినిమాలు థియేటర్లలో సందడి చేయనున్నాయి. విశ్వక్ సేన్ 'ఫంకీ'తో పాటు 'కపుల్ ఫ్రెండ్లీ', 1+1 ఆఫర్ అనే తెలుగు సినిమాలు సిల్వర్ స్క్రీన్ పై సందడి చేయనున్నాయి. అలానే సీతా పయనం, బూకి అనే డబ్బింగ్ చిత్రాలతో పాటు లవ్ స్టోరి, మనసంతా నువ్వే వంటి సినిమాలు రీ రిలీజ్ కానున్నాయి. మరోవైపు ఓటీటీల్లోనూ సుమారు 16 వరకు కొత్త చిత్రాలు స్ట్రీమింగ్‌కి రెడీ అయిపోయాయి. సంక్రాంతికి విడుదలై సూపర్ హిట్స్ అయిన చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు', నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' ఈ వీకెండ్ లోనే ఓటీటీలోకి అందుబాటులోకి రాబోతున్నాయి. వీటితో పాటు బేబీ గర్ల్ అనే మలయాళ డబ్బింగ్ మూవీ, ద కంజూరింగ్, ప్రిడేటర్ బ్యాడ్ ల్యాండ్ అనే హాలీవుడ్ డబ్బింగ్ సినిమాలు ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నాయి. మరి వాలంటైన్స్ వీక్ సందర్భంగా ఏ మూవీ ఏ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుందో తెలుసుకుందాం రండి.

నెట్‌ఫ్లిక్స్ లో

అనగనగా ఒక రాజు (తెలుగు సినిమా) - ఫిబ్రవరి 11
కొప్రో సీజన్ 2 (హిందీ వెబ్ సిరీస్) - ఫిబ్రవరి 11
లీడ్ చిల్డ్రన్ (పోలిష్ వెబ్ సిరీస్) - ఫిబ్రవరి 11
లవ్ ఈజ్ బ్లైండ్ సీజన్ 10 (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) - ఫిబ్రవరి 11
తలైవర్ తంబి తలైమయిల్ (తమిళ సినిమా) - ఫిబ్రవరి 12
జోస్ కాలేజ్ రోడ్ ట్రిప్ (ఇంగ్లిష్ సినిమా) - ఫిబ్రవరి 13
మ్యూజియమ్ ఆఫ్ ఇన్నోసెన్స్ (టర్కీష్ వెబ్ సిరీస్) - ఫిబ్రవరి 13
ద ఆర్ట్ ఆఫ్ సారా (కొరియన్ వెబ్ సిరీస్) - ఫిబ్రవరి 13

అమెజాన్ ప్రైమ్ వీడియో

ప్రిడేటర్: బ్యాడ్‌ల్యాండ్స్ (తెలుగు డబ్బింగ్ సినిమా) - ఫిబ్రవరి 12
ద కంజూరింగ్: లాస్ట్ రైట్స్ (తెలుగు డబ్బింగ్ మూవీ) - ఫిబ్రవరి 13

జీ5

మన శంకరవరప్రసాద్ గారు (తెలుగు సినిమా) - ఫిబ్రవరి 11

సన్ నెక్స్ట్

సూర్య: పవర్ ఆఫ్ లవ్ (కన్నడ సినిమా) - ఫిబ్రవరి 13

సోనీ లివ్

బేబీ గర్ల్ (తెలుగు డబ్బింగ్ మూవీ) - ఫిబ్రవరి 12

ఆపిల్ టీవీ ప్లస్

ఎటర్నటీ (ఇంగ్లిష్ సినిమా) - ఫిబ్రవరి 13
అమెజాన్ ఎమ్ఎక్స్ ప్లేయర్
అమర్ విశ్వాస్ (హిందీ వెబ్ సిరీస్) - ఫిబ్రవరి 11

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**